## కాశ్మీర్ ఉగ్రవాదం బాధాకరం

**దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవేదన.. - కొవ్వొత్తులతో నిరసన తెల్పాలని నివేదన**

**భూత్పూర్,ఏప్రిల్ 24,(ప్రభాతవార్త):** గడచిన మూడ్రోజుల క్రితం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని పహెల్గాంలో పాక్ ఉగ్రవాదుల కాల్పుల్లో,దాడుల్లో భారత్‌కు చెందిన 27మంది పర్యాటకులు, సందర్శకులు మృతిచెందడం మిక్కిలి బాధాకరమని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోని పలు ప్రాంతాల నుంచి సుందర కాశ్మీరాన్ని సందర్శించేందుకు వచ్చిన 27మంది పర్యాటకుల్ని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు.దీన్ని ప్రతి భారతీయుడు ఖండించాలని పిలుపునిచ్చారు.కేంద్రం తక్షణం ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని అన్నారు.ఉగ్రవాదుల కాల్పుల్లో అసువులు బాసిన పర్యాటకుల కుటుంబాలకు ఎమ్మెల్యే జీఎంఆర్ తన తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.కాల్పుల్లో తీవ్రగాయాలపాలైన క్షతగాత్రులకు కేంద్రం మెరుగైన వైద్యసేవలందించాలని కోరారు.ఉగ్రవాదాన్ని అణిచివేసే భారతీయులకు రక్షణ కల్పించి వారికి భరోసా కల్పించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ కోరారు.పాక్ ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఆత్మలకు శాంతి చేకూరాలని మండల కేంద్రాలలో కొవ్వొత్తులతో నిరసనలు,ర్యాలీలు నిర్వహించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ కోరారు.

## విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి



గద్వాల పీజీ సెంటర్‌లో సమ్మె చేస్తున్న అధ్యాపకులు

**గద్వాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వ విద్యాలయాల్లో ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం పీజీ సెంటరు గద్వాల అడ్మినిస్ట్రేషన్ భవనం ముందు కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1270 మంది ఒప్పంద అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా.మంగలగిరి శ్రీనివాసులు, డా. కె.మహేందర్, డా. గోపీనాథ్ రాథోడ్, వంగూరు గణేష్‌లు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి విద్యార్థులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. విద్యార్థులు మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి వారి జీవితాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు భాస్కర్, నవీన్ కుమార్, శ్రీను నాయక్, కోటి, బలి చక్రవర్తి, మమత, స్పందన, శ్యామల, నిఖిత, మైథిలి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో శవమై తేలిన ఉపాధి కూలీ

**బిజినేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** బిజినేపల్లి మండలంలోని వెల్లిన కూలి బిజినపల్లి గ్రామ శివారులోని పాలెం పెంటోని చెరువులో శవమై తేలిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బిజినేపల్లికి చెందిన గుంపాల లక్ష్మమ్మ (45) బుధవారం ఉపాధి హామీ పనుల కోసం ఇంటి నుండి వెళ్లినట్లు కుమారుడు అశోక్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉపాధి పనుల కోసం వెళ్లిన తల్లి సాయంత్రానికి ఇంటికి చేరుకోకపోవడంతో ఈజీఎస్ పనులు నిర్వహించిన ప్రాంతంతో పాటు చుట్టుపక్కల వెతికినట్టు తెలిపాడు. గురువారం ఉదయం పాలెం పెంటోని చెరువులో శవమై తేలడంతో గ్రామస్తులు సమాచారాన్ని కుటుంబీకులకు అందించినట్లు వివరించారు. మృతురాలికి భర్త వెంకటయ్యతో పాటు ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు. ఈ సంఘటనపై కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీరాములు

**బిజినేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** భూముల పరిష్కారానికి తీసుకొచ్చిన భూభారతి చట్టమని ఈనెల 28న భూభారతిపై అవగాహన సదస్సు తహసిల్దార్ శ్రీరాములు తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ చిక్కుడు రవికుమార్‌తోపాటు గురువారం విలేకరులతో మాట్లాడారు. 28వ తేదీన వనపర్తి రోడ్డులో ఉన్న రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహనసదస్సుకు జిల్లాఅధికారులు హాజరవునున్నట్లు వివరించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు రేషన్ డీలర్లతోపాటు ఆయా గ్రామాల ఆదర్శ రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.సకల జనుల హితం కోసం ప్రజా ప్రభుత్వంలో రైతుల చుట్టంగా భూభారతి చట్టం మార నుందని తాసిల్దార్ వివరించారు. సంబంధిత శాఖ అధికారులు విధిగా సమావేశానికి హాజరై భూభా రతి చట్టంపై అవగాహన తెచ్చుకోవాలని సూచించారు.

## ఉపాధి కూలీలకు కల్పించని వసతులు

**జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు రాంబాబు**



మొగలి రావల్ చెరువు ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు

**ఇటిక్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు కనీస వసతులు కనిపించడం లేదని ఎండలు తీవ్రత ఉన్న కారణంగా పరదాలతో నీడ సౌకర్యం ఏర్పాటు చేయా లని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. గురువారం ఇటిక్యాల మండల పరిధిలోని మొగలి రావల్ చెరువు గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను ఆయన కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం కింద కూలీ పని చేసే కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదని తీవ్రతరమైన ఎండల నేపథ్యంలో నీడను ఇచ్చే పరదాలు కూడా లేవన్నారు. అలాగే ప్రథమ చికిత్స కిట్టు లేదని కూలీలు వడదెబ్బకు గురికాకుండా ముందుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా లేవన్నారు. ప్రథమ చికిత్స కిట్టు, తాగునీటి సౌకర్యం, పరదాలతో నీడ సౌకర్యం లేక కూలీలు తమ దృష్టికి తెచ్చారని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు కనీస అవసరాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు..

## పత్తి విత్తనాల వాహనం బోల్తా



పత్తి విత్తనాలను పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల నల్లాల బావి సమీపంలో హైదరాబాదు నుండి కల్వకుర్తికి వస్తున్న జీకే కంపెనీకి సంబంధించిన పత్తి విత్తనాల మినీ వాహనం బోల్తా పడడంతో పత్తి విత్తనాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా పడడంతో పాటు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఏఈఓ సురేష్ పత్తి విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు నాణ్యతమైనవేనని అన్నారు.

# భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సు

### భూమి వివాదాలను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని అమలులోకి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

**మల్దకల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలోని గురువారం ఒక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణి స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాపింగ్, వారసత్వ భూములు, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కోర్టులకు వెళ్లాల్సి ఉండేదని, ఈ చట్టం ద్వారా అలాంటి సమస్యలకు అప్పీల్ చేసుకుంటే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, మల్దకల్ తహాశీల్దార్ షాహీదబేగం, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభకు బీఆర్ఎస్ ఆర్భాటం

**- రజతోత్సవ(సిల్వర్ జుబ్లీ)వేడుకలకు తరలిరావాలని నాయకుల విస్తృత ప్రచారాలు, - గులాబిమయం కానున్న ఓరుగల్లు(వరంగల్)**

**భూత్పూర్,ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) ఏర్పడి ఈ నెల 27నాటికి సరిగ్గా పాతికేళ్ల పూర్తవుతున్న నేపథ్యంలో రజతోత్సవ(సిల్వర్ జుబ్లీ)వేడుకలు తెలంగాణ పోరుగడ్డ ఓరుగల్లు(వరంగల్)లోని ఎల్కతుర్తిలో ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు భారీఎత్తున తరలివెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.జిల్లాకు చెందిన మాజీ మంత్రులు,మాజీఎమ్మెల్యేలు వారివారి పరిధిలో జనసమీకరణ చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.మహబూబ్‌నగర్ నుంచి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,జడ్చర్ల నుంచి మాజీమంత్రి డాక్టర్ ఆవంచలక్ష్మారెడ్డి,వనపర్తి నుంచి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి తమ అధినేత ముందు తమ బలాబలాలు ప్రదర్శించుకునేందుకు యుద్ధప్రాతిపదికన జనసమీకరణ చేస్తున్నట్లు సమాచారం.అచ్చంపేట నుంచి గువ్వల బాల్‌రాజ్, నాగర్‌కర్నూల్ నుంచి మర్రి,నారాయణపేట నుంచి రాజేందర్‌రెడ్డి,షాద్‌నగర్ నుంచి అంజయ్య యాదవ్,మక్తల్ నుంచి చిట్టెం రాంమ్మోహన రెడ్డి,కల్వకుర్తి జయపాల్ యాదవ్,అలంపూర్ నుంచి అబ్రహం,గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జనసమీకరణ నిండా నిమగ్నమయ్యారని తెలుస్తోంది.ఇక దేవరకద్ర నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో సహ పార్టీ నాయకులు,కార్యకర్తలు వరంగల్ సభకు జనాన్ని తరలించేందుకు విస్తృతస్థాయి ప్రచారాలు చేస్తున్నారు.ఇందుకోసం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే ఆవిర్భావసభను విజయవంతంచేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.బ్యానర్లు,ఫ్లెక్సీలు,కటౌట్లు ,ఆటోలు,వ్యాన్లు,ఇ తర వాహనాలకు బీఆర్ఎస్ శ్రేణులు పోస్టర్లు అతికించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పడిన ఉద్యమపార్టీ 25వసంతాల వేడుకకు ఆపార్టీ శ్రేణులు రాష్ట్రాన్ని ముఖ్యంగా వరంగల్‌ను గులాబిమయం చేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

## పేదవారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోతురాజు సోమనాద్రి

**ఇటిక్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పేదవారికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అండగా నిలిచిందని ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్న వారికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు సోమనాద్రి అన్నారు. గురువారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామానికి చెందిన సిద్దేశ్వర రెడ్డికి 34 వేలు,పెద్ద బీచుపల్లి రూ.27 వేల 900 వందలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి కింద చెక్కుల మంజూరు కాగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సరితా తిరుపతయ్య సహకారంతో వారి ఆదేశాల మేరకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి చేతుల మీదుగా వారికి పంపిణీ చేశారు. మరి కొంతమందికి కూడా సీఎం సహాయ నిధి కింద దరఖాస్తులు పంపించినట్లు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వెంకటేష్ యాదవ్, బీచుపల్లి, హనుమంతు, నారాయణ, తిమ్మప్పగౌడ్, సవరన్న, సిరాజ్ మీరాజ్, అంజి. బజరన్న, బలరాముడు, కొండన్న, జాకీర్ పాష, బీచుపల్లి, బలరాముడు, కృష్ణయ్య, రాజు, ఆనందం, వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కేంద్రాల దగ్గర కనీస వసతులు కల్పించాలి

**గత సంవత్సరం చేసిన పనుల బకాయిలను వెంటనే చెల్లించాలి**



బహిరంగ సభ వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**ఉట్కూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల పరిధిలోని పెద్దజెట్రం గ్రామ ఉపాధి పనులు జరుగుతున్న కేంద్రాల దగ్గర కూలీలకు కనీస అవసరాలను కల్పించాలని టెంటు,తాగునీరు,మెడికల్ కిట్టు తదితర సదుపాయాలు కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి కేంద్రాన్ని పరిశీలించి అక్కడ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని స్వయంగా తెలుసుకోవడం జరిగింది. అక్కడ ఎలాంటి టెంటును ఏర్పాటు చేయనందున కూలీలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. అలాగే గత సంవత్సరం పనులు చేసిన పనులకు కూలి డబ్బులు చెల్లించని వారు 15 మందిపైగా ఉన్నారు. మెడికల్ కిట్ సరఫరా లేదు, గ్లూకోస్ ప్యాకెట్ల సరఫరా లేదు. కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పని దినాలు తగ్గించి నీరు కారుస్తున్నదని గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో 8 కోట్ల పది దినాలు కల్పించగా ఈ సంవత్సరం ఆరున్నర కోట్లపని దినాలు మాత్రమే కేటాయించారు. ఈ పథకం కూలీలకు వరం లాంటిదని ఐక్యంగా పోరాడి ఈ పథకాన్ని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జోషి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జోగు శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 26 27న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి సమావేశాలు మరికల్ మండల కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా 26వ తేదీ ఉదయం 11 గంటలకు భారీ బహిరంగ సభ జరగనున్నది ఇట్టి సభకు కూలీలు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ప్రతిభ చాటిన రజితను అభినందించిన ఆదిత్య రెడ్డి



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి గోవిందు కూతురు పుట్టుచీర కార్యక్రమానికి నేషనల్ హెడ్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెసర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి, వారితో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆ చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కుమ్మరి తిరుపతయ్య కూతురు రజిత ఇంటర్మీడియట్ ఫలితాల్లో 800 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా జిల్లెల ఆదిత్య రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్త తిరుపతియ్య స్వగృహానికి వెళ్లి ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన రజితను శాలువతో సన్మానించి భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి, ఉద్యోగం సాధించాలని వారు దీవించారు. పై చదువులకు ఎలాంటి అవసరం ఉన్న అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. యువత ఉన్నత విద్యలను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు జిల్లెల ఆదిత్య రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, ఏఐపిసి జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్, కంబాలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీను, తిరుపతయ్య, మద్దిలేటి, జానంపేట ఇమ్రాన్, కృష్ణయ్య, రమేష్, లక్ష్మణ్‌సాగర్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, ల్యాబ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోతులమడుగులో వరికొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి తనిఖీ



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

**భూత్పూర్,ఏప్రిల్24,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పోతుల మడుగులో రైతుల ప్రయోజనార్థమై ప్రభుత్వమేర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయా ధికారి బొవ్వల్ల వెంకటేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం తూ కాన్ని వేసే మిషన్‌ను పరిశీలించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి ట్యాగ్ తప్పనిసరిగా వేయాలని సూచించారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున తమ వరిధాన్యాన్ని విక్రయించేందుకు వచ్చే రైతులకు షెడ్లు ఏర్పాటుచేయాలని కూడా జిల్లావ్యవసాయాధికారి వెంకటేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తస్లీమ్‌తో పాటు మండల వ్యవసాయాధికారి మురళిధర్,రైతులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వేసవి క్రీడా శిబిరం



క్రీడా శిబిరాన్ని ప్రారంభించిన వ్యాయామ ఉపాధ్యాయుడు

**మల్దకల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మానసికోల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడా శిబిరానికి హాజరై వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవాలని మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి నందు 30 రోజుల క్రీడా శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం రెండు గంటల పాటు ఫుట్ బాల్, హాకీ, హ్యాండ్ బాల్, చదరంగ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షకుడు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ అన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్,ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన వెంకటయ్య నూతన గృహప్రవేశ ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు ఆల శ్రీకాంత్‌రెడ్డి,నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మొహ్మద్ సాధిక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నర్సింగాపూర్‌లో వార్షికోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**భూత్పూర్,ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలోని రెండో వార్డు నర్సింగాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తకోట ఎంపీడీఓ చిన్నమ్మ హాజరై చిన్నారులను అభినందించడంతో పాటు వారికి ప్రొగ్రెస్ కార్డులను అందజేశారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్‌తో పాటు మాజీ కౌన్సిలర్ గోపాల్‌నాయక్,శేఖర్,ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే జరిమానా విధిస్తాం

**మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి**

**పెబ్బేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో గురువారం ప్లాస్టిక్ రైడ్, ఫుడ్ ఇన్స్పెక్షన్ రైడ్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన తనిఖీలలో హోటల్, బేకరీలో మొత్తం 3100 జరిమానా విధించామని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ హోటల్లు, బేకరీ లలో వాళ్ళు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని ఎడల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే ప్లాస్టిక్ కవర్లు కనిపించిన ఎడల తప్పక జరిమానా విధిస్తామని ప్లాస్టిక్ కవర్లు అమ్మిన, వాడిన జరిమానా విధిస్తామని వినియోగదారులు కూడా షాపు వాళ్లకు సహకరించి ప్రతి ఒక్కరు బాధ్యతగా బట్ట సంచులను వాడాలని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి అవగాహన సదస్సు వాయిదా

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన భూభారతి పథకాన్ని రైతులు ,ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 25న అవగాహన సదస్సు నిర్వహించాల్సి ఉండగా మరో మారు అనివార్య కారణాలవల్ల భూభారతి అవగాహన సదస్సు ఈనెల 30కి వాయిదా పడినట్లు మండల తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకం విజయవంతం చేయాలి

**అధికారుల సమన్వయంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని వంద శాతం గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు**

**అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య**



రాజీవ్ యువ వికాసం పథకం పై అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వంద శాతం గ్రౌండింగ్ చేసే విధంగా బ్యాంకర్లు, సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం విజయవంతం చేసేందుకు గురువారం మధ్యాహ్నం ఐ.డి.ఒ సి సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో ప్రత్యేక సంప్రదింపుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ పథకం కింద రూ. 50 వేల నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించనుందన్నారు. ఈ పథకంలో 70 నుండి 100 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని మిగిలిన మొత్తం మాత్రమే బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2495 యూనిట్లు మంజూరు కాగా 6085 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 1328 యూనిట్లు మంజూరు కాగా 2677 దరఖాస్తులు నమోదు అయినట్లు తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 445 యూనిట్లు మంజూరు కాగా 2130 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 29 యూనిట్లు మంజూరు కాగా 64 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా నమోదు అయినట్లు తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా ఇవ్వాల్సిన సబ్సిడీ నిధులు కేటాయించినందున రాజీవ్ యువ వికాసం విజయవంతం చేసి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పిడి డిఆర్డీఓ ఉమాదేవి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటినీ, లబ్ధిదారుల ఎంపిక మే, 21 లోగా పూర్తి కావాలని అన్నారు. మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దరఖాస్తుదారుల దరఖాస్తులు పరిశీలన డెస్క్ స్క్రీన్ పూర్తి చేసి అర్హుల జాబితాను రూపొందించాల్సి ఉందన్నారు. మండలంలోని బ్యాంక్ సర్వీస్ బ్రాంచిల ద్వారా యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని బ్యాంక్ కాన్సెంట్ ఇస్తేనే లబ్ధిదారులకు యూనిట్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అందుకే బ్యాంకర్లు, కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని వందశాతం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాకు కొత్తగా వచ్చిన లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, అసిస్టెంట్ ఎల్డియం సాయి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, ఇతర అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం దేశానికే ఆదర్శం

- రైతు మేలు కోసం భూభారతి : ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి
- భూభారతి చట్టాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

మహబూబ్‌గర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెంపర్ణిక రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కోయిలకొండలో రైతు వేదిక దగ్గర నిర్వహించిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి ధరణి వల్ల రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూసి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పారు. చెప్పిన విధంగానే ధరణిని బంగాళాఖాతంలో విసిరేయడం జరిగిందన్నారు. ప్రజా దీవెనలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి సరిగ్గా 14 నెలల కాలంలోనే ధరణి స్థానంలో కొత్తగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్న తిరిగి



మాట్లాడుతున్న మహబూబ్‌గర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

సరిచేసేందుకు తహసిల్దార్‌కు కానీ, ఆర్డిఓకు కానీ, జిల్లా కలెక్టర్‌కు సైతం అధికారం ఉండేది కాదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో ఎలాంటి తప్పులు లేకుండా భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఏదైనా తప్పులు దొర్లిన సరి చేసే అధికారం మండల తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు ఉంటుందన్నారు. భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వెళ్లి భూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తారన్నారు. రైతుకు భూమికి ఉన్న సంబంధాన్ని ఈ చట్టం దృఢం చేస్తుందన్నారు. రైతులందరికీ ఉపయోగపడేలా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేధావులతో చర్చించి అందరి ఆమోదంతో ఈ చట్టాన్ని ఏప్రిల్ 14నుంచి అమలులోకితేవడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాదీ ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు.

**భూభారతి చట్టాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్**

భూభారతి చట్టాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అన్ని అంశాలను పొందుపరచి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులన్నీ 80 శాతం భూ సమస్యలకు సంబంధించినవే అన్నారు. భూమి రికార్డు లోకి నమోదు కాకపోవడం, నమోదు జరిగికొన్ని సర్వే నెంబర్లు నమోదు జరగకపోవడం, భూమి సాగులోకి ఉండి, రికార్డు లోకి రాకపోవడం, పాస్ బుక్కు జారీ చేసి పహాని నకల్లో ఉండి ధరణిలో విస్తీర్ణం సబ్ డివిజన్‌వారీగా నమోదు కాకపోవడం వంటి ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. మహిళలకు ఆస్తిలో భూమిలో సమాన హక్కులు ఉన్నప్పటికీ వారికి తెలియకుండా అన్నదమ్ములు తమ పేరు మీద నమోదు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. అనంతరం ప్రక్కనేగల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, మండల తహసిల్దార్ రాజా గణేష్, ఎంపీడీవో కాళ్ళప్ప, మండల వ్యవసాయ శాఖ అధికారి యామారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.రామస్వామి, నాయకులు పిట్లశేఖర్ ముదిరాజ్, వేముల జగన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బండి యాదవ్ కుమార్, అంకిళ్ల మాజీఎంపిటిసి మహేందర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్‌అధ్యక్షులు గౌస్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల విక్రం తేజ్ గౌడ్, జి.మనోజ్ కుమార్, సంగనోనిపల్లి నారాయణరెడ్డి, యాదయ్య ముదిరాజ్, ఏం.రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన రైతులు

# ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలి

- ఉగ్రవాదుల దాడికి నిరసనగా న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ
- దాడులకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ



కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**కల్వకుర్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయవాదులు గురువారం కాశ్మీర్ రాష్ట్రంలో పహల్గాం ప్రాంతంలో పర్యాటకులను పట్టుకొని కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించిర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగత్‌పల్లి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు టెర్రరిస్ట్ చర్యలను ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకుల యాత్రీకులను కాల్చి చంపడం దుర్మార్గం చర్య అని, పాకిస్తాన్ కుటిల బుద్ధితో టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఇటువంటి ఘాతుకానికి పాల్పడుతూ ఉండడం దుర్మార్గమన్నారు. తమ దేశ అభివృద్ధిని పట్టించుకోకుండా ఆకలి చావుల గురిచేస్తూ, భారతదేశంలో టెర్రరిస్ట్ ఆగడాలు చేస్తూ సామాన్యులను చంపడం దుర్మార్గమని మండి పడ్డారు. ఈ విషయంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కఠిన నిర్ణయాలకు తీసుకొని పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలి అన్నారు, తీవ్ర వాదులకు వ్యతిరేకంగా తీసుకునే చర్యలకుప్రజల మద్దతు ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు. పల్గాం హంతకులను పట్టుకొని ఉరిశిక్ష వేయించాలి ఖబర్దార్ పాకిస్తాన్... అమాయకపు యాత్రికులను చంపడం దుర్మార్గ చర్య తీవ్రవాద చర్యలను అందరూ ఖండించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కోర్టు నుండి బస్టాండ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎద్దుల నరేందర్ రెడ్డి తో పాటు న్యాయవాదులు అమరేందర్, వెంకట్‌గౌడ్, లక్ష్మినారాయణ, వెంకటేష్, వెంకటరమణ, జగన్, రామ్ గోపాల్, నాగరాజు, శివకుమార్, శ్రీకాంత్, కోట్ర మల్లేష్, నరేష్, మొకురాల మల్లేష్, జంగయ్య, శ్రీను, ఏమల్లేష్, సుభాష్, మహిళ న్యాయవాది శైలజ తదితరులు నిరసన కార్యక్రమాలు పాల్గొని తీవ్రవాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో జరిగినటువంటి భారతీయులపై ఉగ్రవాదుల దాడులకు నిరసనగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఈరోజు అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, భాజపా సీనియర్ నాయకుడు రాములు, మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ, మండల ఉపాధ్యక్షుడు జానీ, మోహన్ రాజు, బూత్ అధ్యక్షుడు రాజేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి పవన్ నవీన్, హిందూవాహిని సభ్యులుఅశోక్, శ్రీహరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువులపై దాడులు చేసి హత్య చేయదాన్ని నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా,సివిల్, మున్సిఫ్ కోర్టులన్యాయవాదులు విధులను బహిష్కరించారు. మృతులకు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని పిరికి పంద చర్యగాబార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ పేర్కొన్నారు. హత్యా కాండను తీవ్రంగా ఖండించారు. మరీ మతం కనుక్కొని చంపడం భారతదేశంలోని ప్రతి పౌరుని హృదయం కలచివేసిందని అన్నారు. ఈ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. అన్నారు. కొత్తగా పెళ్లి చేసుకుని కాశ్మీర్ అంద చందాలను తిలకించడానికి వెళ్లిన నూతన జంట లో భర్తను చంపి భార్యకు తీవ్ర క్షోభను మిగిల్చిన ఘటన దారుణమనిఅన్నారు. ఇలాదాదాపు 30 మంది దాకా పర్యాటకులను



మౌనం పాటిస్తున్న న్యాయవాదులు



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మతం అడిగి మరీ చంపిన ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ప్రతీకార చర్య తప్పక తీసుకుంటుందని పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. బాధితుల కుటుం బాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కార్యదర్శి భీంరెడ్డి, కోశాధికారి ఆడెం శ్రీనివాసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.


**మహబూబ్‌నగర్, ఏప్రిల్24 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాట కులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను ఎస్ఎఫ్ఐ పాలమూరు యూని వర్సిటీ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేష్‌లు అన్నారు. పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల నుండి మెయిన్ గేట్ వరకు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పియు ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీనివాసు, శేఖర్ ,సహాయ కార్యదర్శులు భాను, ఆంజనేయులు, బాలరాజు, నాయకులు, బద్రు, సతీష్, రాజు, రాజేశ్వర్, సంగీత ,గౌతమి శ్రీలత, విజయ తదితరులు పాల్గొన్నారు. పీయూలో కొవ్వొత్తుల ర్యాలీ జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు చేసిన దాడికి నిరసనగా సాయంత్రం 7:00 గంటలకు ఫార్మసీ కాలేజీ నుంచి యూనివర్సిటీ ప్రధాన ముఖ ద్వారం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు.

**జడ్చర్ల, ఏప్రిల్24 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ జడ్చర్ల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం విధులు బహిష్కరించి జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఉగ్రదాడిన్నువ్వు ఖండిస్తూ కారకులకు శిక్షపడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎంఏ మాలిక్ షాకీర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌ప్రశాంత్, ఉపాధ్యక్షుడుఆర్.శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి జి.రమేష్ ,కోశాధికారి పాండుకుమార్, న్యాయవాదులు బి.సాహితీ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్‌శర్మ, అమీనుద్దీన్, మురళీ కృష్ణారావు, ఎస్.రాములు, అబ్దుల్ కరీం, పెద్ది శ్రీనివాసులు, ఆజాం, కౌసర్, తిరుపతి, కె.నరసింహులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా పసిపాప మృతి

- కన్నీరు మున్నీరైనా తల్లిదండ్రులు
- అమరచింతలో అలుముకున్న విషాదఛాయలు

**అమరచింత, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని అనుమానాస్పదంగా పసిపాప మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెల్లితే.. అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కురువ వీధిలో నివాసం ఉంటున్న తెలుగు వంశీ, గాయత్రి దంపతులకు కుమారుడు, కూతురు హార్థిక ఉన్నారు. తల్లిదండ్రులు పొట్టకూటికోసం కూలి పని నిమిత్తం వెళ్లడంతో ఇంటి దగ్గరనే ఉన్న హార్థిక ఆడుతూ సమీపంలోని ఓ ఇంటిలో టాయిలెట్ శుభ్రపరిచే ద్రావణం తాగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అలాగే వేసవికాలంలో ఎండ ఎక్కువ ఉండడంతో వడదెబ్బకు గురైందని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పసిపాప మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరైతున్నారు. పసిపాప మృతిపై అమరచింతలో విషాదఛాయలు అలుముకున్నాయి. పసిపాప మృతి పై ఎస్సైని వివరణ అడగా మాకు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని ఎస్సై తెలిపారు.



అనుమానాస్పదంగా మృతి చెందిన పసిపాప

# ఎస్సైకి అన్నాసాగర్ గ్రామస్తుల వినతి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామంలో చట్టాలు, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, బాల్యవివాహాలు తదితరుల అంశాలపై అవగాహన కల్పించాలని కోరుతూ గురువారం అన్నాసాగర్ గ్రామస్తులు ఎస్సై రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో కార్యక్రమంలో మెన్స్ రేట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, మధు, కిష్టప్ప, సురేందర్ గౌడ్, అనిల్, నరేష్, రాజు గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ పార్కు వద్ద అంగన్‌వాడీల ధర్నా



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** అంగన్వాడీలకు మే నెల అంతా వేసవి సెలవులు అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సి పల్ పార్కు దగ్గర తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ద్దేశించి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌మాట్లాడుతూ విద్యాశాఖలో పాఠశాలలకు వేసవి సెలవు లు అమలు చేస్తుండగా అదే పాఠశాలలో పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి సెంటర్లకు సెలవు లేకపోవడం సరేనది కాదన్నారు. ఎండలు తీవ్రత పెరుగుతున్నదని వడదెబ్బతో పసిపిల్లలు అస్వ స్థతకు గురయ్యే అవకాశం ఉన్నదని, కనుక అంగన్వాడి కేంద్రా లకు మే నెల మొత్తం వేసవి సెలవులు



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అమలు చేయాలని డిమాం డ్ చేశారు. అనంతరం మున్సిపల్ పార్కు ధర్నా చౌక్ నుంచి నారాయణపేట, మక్తల్, మద్దూర్ ప్రాజెక్టు పరిధిలోని పది మంది ముఖ్య నాయకులు కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన స్పందిస్తూ వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి సెలవులు అమలయ్యే విధంగా ప్రయత్ని స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోషి, పుష్ప, రాధిక, సావిత్రమ్మ, బుగ్గమ్మ, సుజాత, చంద్రకళ, ఉమా, మణిమాల, నారాయణమ్మ, లక్ష్మి ,సునీత యశోద తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రక్రియ వేగవంతం చేయాలి

■ జిల్లా హౌసింగ్ పీడీ వైద్యం భాస్కర్

**నవాబుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్ పిడి వైద్యం భాస్కర్ అన్నారు. గురువారం నవాబుపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి స్థలాలను పరిశీలించిన ఆయన గ్రామానికి సంబంధించిన ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ నివేదిక త్వరగా పూర్తిచేయాలని మండల అధికారులకు గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ వేగవంతంగా పూర్తి చేసి ఎంపికైన అన్ని గ్రామాల సంబంధిత ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోకు అధికారులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మండల వ్యాప్తంగా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం మండల పరిషత్ ఆవరణలో ఉన్న మోడల్



ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను పరిశీలిస్తున్న దృశ్యం

పనులను హౌసింగ్ పీడీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి వైద్యం భాస్కర్‌తో పాటు మండల అధికారులు ఎంపీడీవో జయరాంనాయక్, పంచాయతీ కార్యదర్శి సురేష్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేసును నీరు గార్చే కుట్ర..

మొదటి పేజీ తరువాయి భాగం..

వివరించారు. దేవరకద్ర ఎమ్మెల్యే తనను రాజకీయంగా ఎదుర్కోలేకే హత్యాయత్నం కేసును నీరు గార్చాలనే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నవీన్, రూప్ సింగ్, శ్రీకాంత్‌ల మధ్య సుమారు 40 సార్లు జరిగిన ఫోన్ సంభాషణలో తన హత్య గురించే మాట్లాడారని తెలిపారు. తనపై హత్యాయత్నానికి కుట్రలు జరిగింది మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని తిమ్మసానిపల్లి, పాలకొండ, మన్యంకొండ ప్రాంతాలలో అనిఎస్పీకి ఫిర్యాదు చేశానని, ఇక్కడి పోలీసులతో విచారణ చేయించకుండా దేవరకద్ర పోలీస్ స్టేషన్ కు కేసును బదలాయించి వారి చేత విచారణ చేయించడం చూస్తుంటే రాజకీయ కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్‌కు తనని రాజకీయ ప్రత్యర్థి అవుతాననే భయంతోనే తనను టార్గెట్ చేస్తున్నాడని ఆరోపించారు. తన ప్రాణానికి ఏదైనా హాని జరిగిందంటే దేవరకద్ర శాసనసభ్యులు ,జిల్లా ఎస్పీ బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో జడ్చర్ల పాలమూరు దేవరకద్ర నియోజకవర్గం ఇప్పుడిప్పుడే జనాలు ప్రశాంతంగాతమ పనులు తాము చేసుకుంటున్నామని అనుకుంటున్న సమయంలో హత్యాయత్నం కుట్ర భగ్నం అనే కథనాలతో మళ్లీ ఆందోళనలో జిల్లా ప్రజలు ఉన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే బిజెపి మండల స్థాయి నాయకులను అక్రమ కేసులు పెట్టిబెదిరింపులకు గురిచేస్తున్నారని, పద్ధతి మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాలమూరు నియోజకవర్గ కన్వీనర్ హాచిగట్ల అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడుగారి రమేష్ కుమార్, భారతీయ యువమోర్చా నాయకులు సంపత్ కుమార్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

అధికారి, జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిఆర్డిఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, ఎస్‌సి అభివృద్ధి శాఖ డిడి సుదర్శన్, మండల స్పెషల్ ఆఫీసర్లు సిపిఓ రవీందర్, డిడిఉద్యాన శాఖ వేణుగోపాల్, జిల్లాయువజన, క్రీడల అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన లొంక గంగావతి, వెంకట్రాంరెడ్డి కుమారుడు అభిలాష్‌రెడ్డి వివాహానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరుల తో పాటు కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగుతూ కాసేపు సందడి చేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గంధం రంజిత్ కుమార్, మహేశ్వర్‌రెడ్డి, మధుసూదన్‌గౌడ్‌నాయకులుకార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం




ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**నవాబుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** తోటి స్నేహితుడు తండ్రి మరణానికి బాసటగా స్నేహితులు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. గురువారం మండల పరిధిలోని లోకిరావు గ్రామంలో తోటి స్నేహితుడు కావలి రాజశేఖర్ తండ్రి కావలి నరసింహులుప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి మరణించదంతో, ఆయన కుమారుడు కావలి రాజు స్నేహితులు లోకిరేవు గ్రామ స్నేహితుడి కుటుంబానికి బాసటగా నిలవాలని, స్నేహితులందరూ చందాల రూపంలో రూ. 18వేల వసూలు చేసి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం తమ వంతు సహాయంగా రూ.18000 సహాయంగా అందజేశారు. తన కుమారుడైన కావలి రాజశేఖర్‌కు ఆయన స్నేహితులు జి వెంకటేష్ రూ.5000, టి. సుధాకర్ రూ.5000 ఇవ్వగా మిగతా వారు తమకు తోచినంత సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, గొర్రెంక లింగం, కావలి గణేష్, కుంటోళ్ల చెన్నయ్య, కానపురం మహేష్, కుంటోళ్ల ఆంజనేయులు, కుంటోళ్ల రాములు, మరికంటి రమేష్, వీరందరు కలిసి రూ.18000 అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

# అర్హులైన పేదవాళ్లకే ఇళ్లను కేటాయించాలి

## అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**కృష్ణ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల ఎడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత ఎంపిక ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందనీ ఏ మాత్రం పక్కదోవ పట్టకుండా అర్హులైన వారికే ఇళ్లను కేటాయించాలని మండల అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులగుర్తింపునకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలన్నారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 30వ తేదీలోపు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జానయ్య, గ్రామ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న దృశ్యం

## ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలి

◆ పియూలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన, కొవ్వొత్తులతో ర్యాలీ



ఉగ్రదాడికి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్24 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేష్‌లు అన్నారు. పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల నుండి మెయిన్ గేట్ వరకు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను ముక్తకంఠంతో ఖండించాలని, ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పియు ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, శేఖర్ ,సహాయ కార్యదర్శులు భాను, ఆంజనేయులు, బాలరాజు, నాయకులు, బిద్దు, సతీష్,రాజు, రాజేశ్వర్, సంగీత ,గౌతమి శ్రీలత, విజయ తదితరులు పాల్గొన్నారు. పియూలో కొవ్వొత్తుల ర్యాలీ జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు చేసిన దాడికి నిరసనగా సాయంత్రం 7:00 గంటలకు ఫార్మసీ కాలేజీ నుంచి యూనివర్సిటీ ప్రధాన ముఖ ద్వారం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## జడ్చర్లలో న్యాయవాదుల విధుల బహిష్కరణ



జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

**జడ్చర్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ జడ్చర్ల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం విధులు బహిష్కరించి జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఉగ్రదాడిని నువ్వు ఖండిస్తూ కారకులను శిక్షపడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎంఏ మాలిక్ షాకీర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రశాంత్, ఉపాధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి జి.రమేష్, కోశాధికారి పాండుకుమార్, న్యాయవాదులు బి.సాహితీ రెడ్డి, భాస్కర్‌రెడ్డి,ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌ఖన్న, అమీనుద్దీన్, మురళీ కృష్ణారావు, ఎస్.రాములు, అబ్దుల్ కరీం, పెద్ది శ్రీనివాసులు,అజాం, కౌసర్,తిరుపతి, కె.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను కొల్లగొట్టేందుకే చట్టం సవరణ

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** దేశంలో ముస్లిం ఆస్తులను కొల్లగొట్టేందుకే వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని నేడు ముస్లిం చట్టాలపైన దాడి రేపు ఇతర మతస్తుల ఆస్తుల పైన దాడి చేస్తారని ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే వక్ఫ్ చట్టం సవరణ చేశారని దీనిని సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని వెంటనే సవరణ రద్దు చేయాలని ముస్లిం సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్‌నగర్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వక్ఫ్‌బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టాన్ని సవరణ చేయడం దుర్మార్గమన్నారు. ఆల్మేవ రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ హుసేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేసి సుప్రీంకోర్టులో ఎందుకు అప్పీల్ వేయలేదని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ మాట్లాడుతూ దేశంలో అనేక చట్టాలను తారుమారు చేసి హిందూ రాష్ట్రం స్థాపననే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు స్వతంత్ర పోరాటంలో ఎన్నడుపాల్గొనని మతతత్వ బిజెపి పార్టీ నాయకులు నేడు నిజమైన భారతీయులమని చెప్పుకోవడానికి సిగ్గు వేస్తుందని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తిలు మాట్లాడుతూ ఎవరైనా తమ భూములను వక్ఫ్ బోర్డ్ కు అప్పుచెప్పాలంటే ఐదు సంవత్సరాలు ముస్లిం మతం ఆచరించి ఆ తర్వాత అప్పజెప్పాలనే చట్టం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ గులాం గౌస్ , ఆవాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఖయ్యూం, సలీం, ఆవాజ్ నాయకులు సయ్యద్ జహంగీర్, సయ్యద్ గౌస్, కమరలి, సిపిఎం సీనియర్ నాయకులు ఆర్.రామ్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాలమోహన్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు, టిఆర్ఎస్ నాయకులు ఖదీర్, మైనార్టీ జేఏసీ నాయకులు మోషన్ ఖాన్ కమిటీ చైర్మన్ నూరులాసన్, మైనార్టీ నాయకులు ఖలీద్ నవీద్, బాధివుల్ల బేగ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు మే నెల వేసవి సెలవులు ఇవ్వాలి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు, మినీ టీచర్లకు, హెల్పర్లకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నా చేస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే జీవో జారీ చేసి సెలవులు ప్రకటించాలని కోరారు. కనీస వేతనాల చట్టం ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలని, నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో శంకర్‌కు అందజేశారు. ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవిత ,సరోజ, గౌసియా, సుగుణ, సువర్ణ, గౌస్య, నరసమ్మ, రేణుక, చంద్రకళ, లక్ష్మి, రాజ్యలక్ష్మి, నాగమణి, లీల, ప్రభావతి పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల, నగరాల 2వ సెంటర్, నాగసానిపల్లె, జానంపేట, షేర్‌పల్లి గ్రామాలలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి పెబ్బేరు మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా, ఏ రోజుకు ఆరోజు పూర్తి లెక్కలు రికార్డులో పొందపరచాలని, తడిసిన ధాన్యమును ప్రభుత్వం కచ్చితంగా కొంటుందని, రైతులు ఆందోళన చెందవద్దని మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి పెబ్బేరు మండలం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే.ఆశన్న, షేర్‌పల్లినాగరాజుసాగర్, తాటిపాముల వెంకటయ్యనాయుడు, నాగసాని పల్లె ఈశ్వరయ్య, జానంపేట విజయ్ కుమార్‌రెడ్డి, ఏఈఓలు, మహిళా సంఘాల అధ్యక్షులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం : డా ప్రేమ్ కుమార్

**ఇటిక్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** అమాయక ప్రజలను ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని ఉగ్రమూకలు జరిపిన ఈ దాడి దేశాన్ని కలిచి వేసిందని ఇలాంటి దాడులు ప్రజల ప్రాణాలను తియ్యడం తప్ప ఉగ్రవాదులు సాధించేది ఏమి లేదని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన జమ్మూ కాశ్మీరులో అమాయక టూరిస్ట్‌లపై దాడులు చేసి చంపడం ఉగ్రవాదుల చేతకానితనం అని తగిన విధంగా దానికి ధీటుగా మన దేశ సైన్యం ఉగ్రవాద మూలాలను తుద ముట్టించాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈత సరదా విషాదంగా మారకూడదు

◆ చిన్న చిన్న నిర్లక్ష్యాలు ప్రాణ నష్టానికి దారితీయవచ్చు
◆ ఈత నేర్చుకునే వారు పెద్దల సమక్షంలో నేర్చుకోవాలి
◆ తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలి
◆ పోలీసు అధికారులు పట్టణాలు, గ్రామాలలో అవగాహన కల్పించాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ (ఫైల్)

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు, సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు వెళుతుంటారు ఈత సరదా విషాదం కారాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈత సరదావిషాదంగా మారకూడదని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చ లేరని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు,కాలువల వద్దకు, కుంటలు వద్దకు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోనిసంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాద మని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ వేసవికాలంలో జిల్లాలోఈత కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో అవగాహన కల్పించేవిధంగా, ఈతకు వెళ్ళినప్పుడుపాటించాల్సిన జాగ్రత్తల పైఅవగాహన కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని, పోలీసుశాఖతో ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కోరారు.

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటాం..

■ మక్తల్ మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన చివరి వడ్లగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఏమాత్రం అధైర్య పడకుండా కొనుగోలు కేంద్రాలకు వడ్లను తీసుకువచ్చి కనీస మద్దతు ధరను పొందాలని మక్తల్ మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని ముష్టిపల్లిలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురు వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎక్కడికక్కడ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు అవస రమైన గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తేమ లేకుండా వడ్లను తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్‌మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, పిఏసిఎస్ అధికారి రాములు,నాయకులు బురుజు సుధాకర్‌రెడ్డి,నర్సింలు, డీలర్ లక్ష్మారెడ్డి, సురేష్‌రెడ్డి, కావలి నందు కావలి నాగప్ప పాల్గొన్నారు.

## వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి



**అయిజ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** పెండింగ్లో ఉన్న వేదన బకాయలు వెంటనే చెల్లించాలని గురువారం మండల కేంద్రంలోనీ మండల ప్రజాపరిషత్ ఆవరణలో తెలంగాణ గ్రామ పంచాయత్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు 6 గంటల నుండి సాయంత్రం 6,7 గంటల వరకు పనిచేస్తున్నారు. మంచినీటి పారిశుధ్యం వీధిదీపాలు అధికారులు,గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటారు. కానీ గ్రామపంచాయతీ కార్మికులకు చాలించాలని జీతాలతో కుటుంబం అర్ధ ఆకలితో జీవిస్తున్నారునీ వచ్చే జీతం కూడా సరైన సమయానికి రాక ఐదుఆరు నెలలు నుంచి పెండింగ్లో ఉన్నాయి, వీరికి ఈఎస్ఐ, పిఎఫ్, రెండో పిఆర్‌సిపరిధిలోకి గ్రామపంచాయతీకార్మికులనుతీసుకోవాలినీ డిమాండ్ చేశారు,పిచ్చి 51జీఓ సవరించాడు.సహజ మరణానికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి, వయసు మీద పడి చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.అలాగే సెక్రెటరీల ద్వారా హైడెడ్ కార్డులు ఇప్పించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. మండల అధ్య క్షుడు బత్కన్న, మండల ప్రధాన కార్యదర్శి రాజు పంచాయత్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్కిప్పింగ్ డే..



విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

**మక్తల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** జాతీయ స్కిప్పింగ్ డేను పురస్కరించుకొని గురువారం సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మినీ స్టేడియంలో బాలికలకుస్కిప్పింగ్ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. క్రమం తప్పకుండా స్కిప్పింగ్ చేయడం వలన శరీరంలోని కండరాలు, ఎముకలు దృఢంగా ఉంటాయని ఆయన అన్నారు.అలాగే మానవుని ఏకాగ్రత,తెలివితేటలు పెంపొందేందుకు స్కిప్పింగ్ దోహదపడుతుందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన లక్ష్మి, అంకిత, అలివేలు,రాజేశ్వరి,జోషిత,అఖిల, లింగమ్మ, వేద విశిష్ట, నందన, పవిత్రలకు జ్ఞాపికలను అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టెన్నికాయిట్ ప్రధాన కార్యదర్శి బి.దీప, శిశు మందిర్ ప్రిన్సిపాల్ బి.కుర్మయ్య, పిఈటి రాఘవేందర్, బి.రాము,ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

**మక్తల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతన్ గోడ్, కాట్రేవ్ పల్లి గ్రామాల మధ్య నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 12 సెల్ ఫోన్లు, మూడు బైకులతో పాటు రూ.31,900/ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనా పేకాట, జూదం, బెట్టింగ్ వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**ధన్వాడ,ఏప్రిల్24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బాలకృష్ణ,కారోబార్ భాను,ఇమ్రాన్, రమేష్, బాలయ్య, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌గౌడ్,రాము, పలువురు మహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఏఎన్సి రిజిస్టరు, ఈడిడి, మందుల స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఉన్న మందులు, వాటి తుది గడువు తదితర అంశాలను పరిశీలించారు. గర్భిణుల ఏఎన్సి సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ రక్త హీనత లేకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన కాసుల అరవింద్ చారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతి చెందిన అరవింద్ చారి కుటుంబానికి బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజుఆచారి సహకారంతో కల్వకుర్తి పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి రూ.55వేలు గురువారం పార్టీ కార్యకర్తలు అందించారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని తల్లోజు ఆచారి భరోసా కల్పించారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణానికి చెందిన మిత్ర ఫౌండేషన్ సభ్యులు అరవింద్ చారి ఇద్దరు పిల్లలను 10వ తరగతి పూర్తయ్యే వరకు సంబంధించిన పూర్తి బాధ్యతలు స్వీకరించినందుకు బీజేపీ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి



పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు చిహ్నాలు అలంకరిస్తున్న ఎస్పీ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి పదోన్నతి పొందుతున్నఖిల్లాఘనపూర్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఎం.సుధాకర్, ఎస్సైగా వనపర్తి రూరల్ పోలీస్టేషన్ కానిస్టేబుల్ ఎన్.రాజగౌడ్, హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అదనపు ఎస్పీ,మహేశ్వరరావు, పదోన్నతి పొందిన ఎస్సై,హెడ్ కానిస్టేబుల్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెండ్

**అలంపూర్ ఏప్రిల్24 ప్రభాతవార్త :** బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మను దేవాదాయశాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈఓ పురేందర్ కుమార్ తెలిపారు. అయనపై వచ్చిన ఆరోపణలపై దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేసిన తరువాత అతనిపై సస్పెండ్ వేటు వేసారన్నారు. అలాగే ప్రధాన అర్చకుని దగ్గర ఉన్న ఆభరణాలు, వస్తువులు ఆలయానికి అప్పచెప్పాలని ఈఓ అన్నారు.

## రేపు భూ భారతిపై అవగాహన

**వెల్దండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో శనివారం రైతు వేదికలో ఉదయం 11 గంటలకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ కార్తీక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించితో పాటు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్, ఆర్డీఓ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తప్పకుండా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అణిచివేయాలి

◆ మూసాపేట బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు నల్ల తిరుపతయ్యగౌడ్

**మూసాపేట్,ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని మూసాపేట మండల బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు నల్ల తిరుపతయ్య గౌడ్ ఓ ప్రకటనలో కోరారు పర్యావరణంతో అహ్లాదాన్ని అందించే పహల్గాం ప్రాంతంలో పర్యటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా తుపాకులతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రదాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఉగ్రవాదం అనేది ఒక పిరికిపంద చర్యని నిత్యం శాంతితో ప్రశాంతవాతావరణంలో ఉన్న భారత దేశంలో ఉగ్రవాదులు అశాంతి నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని ఆయన హెచ్చరించారు. దేశంలోనే సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన పద్ధతులను కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కాశ్మీర్ పహాల్గం ఉగ్రదాడి పట్ల మైనార్టీ యువకుల ఖండన



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ధన్వాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి పట్ల ధన్వాడ మైనార్టీ యువకులు ఖండించారు. ధన్వాడలో మైనార్టీ ఆధ్వర్యంలో ఉగ్ర దాడి పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఉగ్రదాడిలో అమరులైన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఉగ్రవాదులు ఇలాంటిచర్యలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మైనార్టీ యువకులు ఈ సందర్భంగా మైనారిటీ యువకులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

**మక్తల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గమ్ లో ఇటీవల జరిగిన మారణకాండకు బాధ్యులైన ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను గురువారం మక్తల్‌లో దహనం చేశారు.ఈ సందర్భంగా బజరంగ్ దళ్, హిందూ వాహిని, ఏబీవీపీ, అయ్యప్ప ప్రచార సమితిల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానికఅంబేద్కర్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం తాసిల్దార్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో ఆయాసంఘాల ప్రతినిధులు మంజునాథ్, కుర్మయ్య, రామలింగం,వినయ్,రాజాగౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభను సక్సెస్ చేద్దాం

**వెల్దండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** ఈ నెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు జంగిలి ఆనంద్ పేర్కొన్నారు. గురువారం వెల్దండ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ గోడపత్రికను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచన మేరకు అన్ని గ్రామాల్లోకి పోస్టర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కేటీఆర్ పిలుపుమేరకు అన్ని గ్రామాల్లో పార్టీ దిమ్మెలు ఏర్పాటు చేసి పార్టీ జెండాలు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్, కే.వెంకటయ్య, జంగిలి రవికుమార్,ఏకుల అంజయ్య,గోరటి సంజీవ్, బాలు నాయక్,సజ్జన్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం



# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## కుటుంబాల మధ్య

# చిచ్చుపెట్టిన "ధరణి"

- "భూ భారతి" రైతుకు వరం
- ఒకే రోజు రిజిస్ట్రేషన్ మ్యుటేషన్
- హన్వాడకు 1225 ఇందిరమ్మ ఇండ్లు
- రైతు సదస్సులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

పాల్గొన్న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి



సదస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** భూ భారతి చట్టం రైతుకు వరం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో ఉన్న ధరణి వల్ల కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టిందని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఈ భూ భారతి చట్టం ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగపంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పుస్తకం జారీ చేస్తారని రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకేరోజు జరిగిపోతుందని ఆయన తెలిపారు. గతంలో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉండేది కాదని కానీ భూభారతిలో తప్పుల సవరణకు రికార్డులలో అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం మీకోసం పనిచేస్తుందని, అందుకే హన్వాడ మండలంలో 1225 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, మండలంలో లో ఓల్టేజ్ సమస్య లేకుండా రెండు సబ్ స్టేషన్‌లను రెండు నెలలలోగా పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతులకు రుణమాఫీ చేశామని, ఆయన గుర్తు చేశారు. గతంలో గ్రామాల్లో ఉన్న విఆర్ఎ, వీఆర్వో వ్యవస్థ ను త్వరలో తీసుకురాబోతున్నాం అని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న హన్వాడ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మహిళా సమైక్య ద్వారా ఒక్కరికి రూ. 50 వేల చెక్కు ను జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం హన్వాడ మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, హన్వాడ మండల తహసిల్దార్ కిష్ట్యా నాయక్, ఎంపిడిఓ యశోద, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, నవనీత, బుద్దారం సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, లింగం నాయక్, వెంకటయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

**అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టి కట్టపై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను నాటాలని సూచించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నల్లచెరువు కట్టపై నడుస్తూ వాకర్స్‌తో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# ఎండ.. ప్రచండ..



- రెడ్ జోన్‌కి చేరువలో జోగులాంబ గద్వాల
- అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు
- ఉక్క పోతకు జనాలు బెంబేలు
- సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు
- మే నెలలో మరింత పెరిగే అవకాశం
- వాతావరణ శాఖ హెచ్చరికలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24 ప్రభాత వార్త:** వాతావరణంలో మార్పుల కారణంగా ఈ ఏడాది ఎండ తీవ్రత మరింత పెరగనుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. ఈసారి హీట్ వేవ్ సంఖ్య మరింత పెరుగనుందని అధికారులు చెబుతున్నారు. ఈట్ వేవ్ అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున ఈ ఏడాది సుమారు పది శాతం విద్యుత్తు వాడకం పెరగనున్నట్లు అంచనా వేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా రెడ్‌జోన్‌కి చేరువలో ఉండడం ప్రజలను మరింత ఆందోళనకు గురి చేస్తున్నది.

భానుడు భగ్గుమంటున్నాడు నడినెత్తిన నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం8గం.లకే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక మధ్యాహ్నం వేళ ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎండలు దంచి కొడుతున్నాయి. భానుడు ఉగ్రరూపం దాల్చి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మరోవైపు రాత్రి పూట ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. అర్ధరాత్రి ఉక్కపోత ఎక్కువగా పెరగడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండలకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. భానుడు ఉగ్రరూపం దాల్చి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 8 దాటితే భానుడు భగభగమనడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. సూర్యుడు రోజురోజుకూ తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 6 గం.ల వరకూ ఎండలు దంచికొడుతున్నాయి. ఎండ వేడిమి తట్టుకునేందుకు ఫ్యాన్లు, కూలర్లు నడిచినా ఉక్కపోతతో సతమతమవుతున్నారు. ఉదయం 10 గం.లకే ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఎండకు తోడుగా వడగాల్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జోగులాంబ జిల్లాలోని 45 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వనపర్తి జిల్లాలు 43 డిగ్రీలు, నారాయణపేట జిల్లాలో 42.8 , మహబూబ్‌నగర్ జిల్లాలో 42.6, నాగర్‌కర్నూల్ జిల్లాలో 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒవైపు ఉక్కపోత, మరోవైపు అడపా దడపా విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, నాన్న ఇబ్బందులు పడుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు.

**24న ఉమ్మడి జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతలు**

| | కనిష్టం | గరిష్టం |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 23.4 | 42.6 |
| నాగర్‌కర్నూల్ | 23.0 | 42.5 |
| వనపర్తి | 25.3 | 43.0 |
| జోగులాంబ | 25.7 | 44.8 |
| నారాయణపేట | 23.7 | 42.8 |

## వరి కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే వివరాలు నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే వివరాలు రిజిస్టరులో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కొత్తకోట మండలం పాలెం వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో టెంట్, వడ్లు తూర్పు పట్టే ఫ్యాన్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెంట్ వేయించాలని, తాలు తొలగించేందుకు ఫ్యాన్ పెట్టించి ఉపయోగించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. సెంటర్ ఇంచార్జిని వచ్చిన వడ్లు సన్నరకమా లేక దొడ్డ రకమా అనేది శాస్త్రీయంగా ఎలా నిర్ధారిస్తావు క్యాలీపర్ మీటర్ ద్వారా చూపించమని అడిగారు. సెంటర్ ఇంచార్జి క్యాలీపర్ మిషన్ ఎలా ఉపయోగించాలి, అందులో ప్రామాణిక విలువలు ఏంటి అనేది చెప్పకపోవడంతో వెంటనే సెంటర్ ఇంచార్జిని మార్చాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి సెంటర్లో శిక్షణ పొందిన వారిని మాత్రమే సెంటర్ ఇంచార్జిగా నియమించాలని ఆదేశించారు. వడ్లలో తాలు, గడ్డి అధికంగా కనిపించడంతో పెడస్టల్ ఫ్యాన్, పాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసి కొనుగోలు చేయాలని సెంటర్ ఇంచార్జిలను ఆదేశించారు. దొడ్డ రకం, సన్నరకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా నిర్వహించాలని, శిక్షణ పొందిన వారే సెంటర్ ఇంచార్జిగా ఉండాలని ఆదేశించారు. కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**ఉట్కూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండల కేంద్రాల్లోని గురువారంరోజు రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ధరణితో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గత ధరణి చట్టం స్థానంలో ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వారు తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్‌ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకురావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు. ఈ కొత్త చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్‌లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త చట్టం లో 4, 5, 6, సెక్షన్లు రైతులకు ఉపయోగపడే ప్రొవిజన్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే సాదా బైనామాల పరిష్కారానికి కూడా కొత్త చట్టంలో ప్రత్యేక ప్రొవిజన్ ఉందని, మిషన్ మోడ్ లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో అన్ని అధికారాలు కలెక్టర్ వద్దనే ఉండేవని, ఇప్పుడు తహసిల్దార్, ఆర్డీఓ, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలోనూ అధికారాలు ఉన్నాయన్నారు. పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్‌లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి 10 నెలలు అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కష్టపడ్డారని తెలిపారు. ధరణి చట్టంతో గత ప్రభుత్వం రైతులను తికమక పెట్టిందని, రైతుకు భూమికి ఉన్న బంధాన్ని తెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న భూ సమస్యలకు నేరుగా జిల్లా కలెక్టర్ వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తహసిల్దార్ స్థాయిలోనే చాలా సమస్యలకి పరిష్కారం లభిస్తుందని చెప్పారు. భూ భారతి చారిత్రాత్మక చట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు రైతులందరూ తెలుసుకుని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి తమ సమస్యలను ఆయా సెక్షన్ల కింద చేయాలని అధికారులను అడగాలని, మన సమస్యలకు అధికారులు నెల రోజుల్లోపు పరిష్కారం చూపకపోతే నెల తరవాత ఆటోమేటిక్‌గా పోర్టల్‌లో సమస్య పరిస్కరించబడుతుందని తెలిపారు. రైతు జీవితం భూమితో, పాస్ బుక్‌తో ముడిపడి ఉంటుందన్నారు. కానీ ధరణితో పార్ట్ బి పేరిట రైతుకు,పాస్ బుక్ మధ్య ఉన్న బంధాన్ని తెంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి భూతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకే కాదు నర్వ మండలానికి కూడా పట్టిందని ఎద్దేవా చేశారు. నర్వ మండలంలో ఎన్నో కుటుంబాలలో శుభ కార్యాలు ధరణి వల్ల నిలిచిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. రైతులు కొత్త చట్టంలోని సెక్షన్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇకపై భూ సమస్యలతో ఏ రైతు కూడా ఇబ్బంది పడటానికి అవకాశమే లేకుండా సీఎం రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు, రైతులు పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా సదస్సులలో ఊట్కూరు, మండల తహసిల్దార్ చింత రవి, వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యఘ్నేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసును నీరు గార్చే కుట్ర..

**నాకు ప్రాణహాని జరిగితే దేవరకద్ర ఎమ్మెల్యే, ఎస్పీదే బాధ్యత**

**మీడియా సమావేశంలో దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి**




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొండా ప్రశాంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** తనపై జరిగిన హత్యాయత్నం కేసును పిటి కేసుగా చిత్రీకరించేందుకు స్థానిక పోలీసులు యత్నిస్తున్నారనీ, పోలీసులపై దేవరకద్ర అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తను, బిజెపి మండల నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. నన్ను మా పార్టీ నాయకులపై కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారు. సీఐ రామకృష్ణ చాలా నిజాయితీగల అధికారి. ఆయనకు ఈ కేసును అప్పగిస్తే పారదర్శకంగా విచారణ చేయమంటే అసలు నిజాలు బయటకు వస్తాయని అన్నారు. ఈ కేసు విచారణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రశాంత్ రెడ్డి కోరారు. తన హత్యకు కుట్ర ఓఫంక్షన్‌లో జరిగిందని తెలిపారు. అంతర్ రాష్ట్రకిల్లర్‌తో ప్లాన్ రూపొందించాలని –మిగతా3లో..

## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**పకడ్బందీగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**రాజీవ్ యువ వికాసం పథకం**

**సమావేశంలో కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు,ఎస్‌సి.,ఎస్‌టి.,బిసి.,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు మండల స్థాయి కమిటీ పరిశీలించిన తర్వాత జిల్లా స్థాయి కమిటీ అప్లికేషన్లను తదుపరి క్షుణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేయాలని, మండల కమిటీలు రేపటి నుండి సమావేశాలు జరిపి లబ్దిదారులను ఎంపిక చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద అప్లై చేసుకున్న అర్హులైన వారి అప్లికేషన్లను బ్యాంకుల వారిగా వేరు చేసి వారి సిబిల్ స్కోరు వివరాలను ఆయా బ్యాంకులు పరిశీలించాలని, ఈ పథకానికి అర్హత ఉన్న వారి అకౌంట్ల వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని బ్యాంకర్లకు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రాజీవ్ యువ వికాసం నోడల్ –మిగతా3లో..

# రాష్ట్రంలోనే మొదటి స్థానంలో డయాలసిస్ యూనిట్

**వెల్దండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించినందుకు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకుగాను డయాలసిస్ బాధితుల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వారికి తినిపించారు. అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ కల్వకుర్తి డయాలిసిస్ యూనిట్‌కి అందించిన అవార్డు షీల్డ్‌ని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శివరాంకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా నిమ్స్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ గంగాధర్‌తో కలిసి జూమ్ సమావేశంలో ప్రసంగించి, వారికి మన డయాలసిస్ యూనిట్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డు పక్కన నిర్మించిన రోగి సహాయకులు వేచి ఉండే షెడ్డుని, మొదటి అంతస్తులో నిర్మించిన అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌ను



అడ్మినిస్టేషన్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆసుపత్రిలోని వార్డుల్లో తిరిగి పేషెంట్లను పలకరించి వారి బాగోగులు, వారికి అందుతున్న సేవలు వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి,



అవార్డు షీల్డ్‌ను అందజేస్తున్న దృశ్యం

పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు షేక్ ఇజాజ్, రమాకాంత్ రెడ్డి, జిల్లెల రాములు, రేష్మ, వైద్యులు డాక్టర్ యశోదభాయి, విష్ణు, శివ, స్వప్న, షకిల్, నర్సింగ్ సిబ్బంది శిరోమణి, బాలమణి, జాయ్, మెర్సి సునీత, ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు, ఆరోగ్య మిత్రాలు పాల్గొన్నారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా న్యాయవాదుల ర్యాలీకి మద్దతు**

**పార్టీలకతీతంగా కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి ఖండన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** అఖండ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాకిస్థాన్ ఉగ్రవాదులు కుట్ర చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో న్యాయవాదులు చేపట్టిన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. భారతదేశంలో కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి సోదర భావంతో జీవిస్తున్నామని, పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారతదేశంలో కులమతాల మధ్యన చిచ్చు పెట్టి దేశంలో అల్లర్లు సృష్టించేందుకు పన్నాగం పన్నారన్నారు. భారత ప్రభుత్వం, దేశ సైనికులు ఏ నిర్ణయం తీసుకున్నా దేశం మొత్తం రాజకీయాలకు అతీతంగా, పార్టీ భావ జాలాలకు అతీతంగా ఏకతాటి మీద ఉండి, అండగా ఉండాల్సిన సమయం అని ఆయన చెప్పారు. ఇప్పుడిప్పుడే కాశ్మీర్ లో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతూ కళకళలాడుతూ ఉందని, టూరిస్టులు పెరగడంతో కాశ్మీర్ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, అక్కడ వారి జీవన ప్రమాణాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని, పాఠశాలలు కూడా అభివృద్ధి చేసుకుంటూ కులమతాలకు అతీతంగా వారు సంతోషంగా మంచి జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పాక్ ఉగ్రవాదులు పన్నాగం పన్నారని ఆయన అన్నారు. ఈ దేశం నాది, ఈ దేశం మనది అనే భావన మనకందరికి ఉండాలని, ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, గుండా మనోహర్, వీరబ్రహ్మాచారి, రమాకాంత్ గౌడ్, మురళి కృష్ణ, లక్ష్మయ్య, కృష్ణయ్య, అనంతచారి, శ్రీపాదరావు, విక్రంగౌడ్, కృష్ణయ్య పాల్గొన్నారు.




నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం, న్యాయవాదులు